# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 364 | పేజీలు: 4 | వెల: 4/- | శుక్రవారం ● 19, జులై 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి




ఇకపై శ్రీవాణి ఆఫ్ లైన్ టికెట్ల కోటా....

## రోజుకు 1000 మాత్రమే.!

**తిరుమల,జులై 18(నమస్తే ఉదయం):** తిరుమల శ్రీవారి దర్శనానికి పెరుగుతోన్న భక్తుల రద్దీ దృష్ట్యా,సామాన్య భక్తులకు మరింత ప్రాధాన్యత పెంచేందుకు వీలుగా తితిదే చర్యలు తీసుకుంది.జులై 22 నుంచి శ్రీవాణి దర్శన టికెట్ల రోజు వారి కోటాను వెయ్యికి పరిమితం చేసింది.ఇందులో భాగంగా ఆన్‌లైన్‌లో ఏ మార్పు చేయకుండా 500, మిగతా.. 2లో

## 20 లోగా 'నీట్' ఫలితాలు ప్రకటించండి




- ఫలితాలను వెబ్‌సైట్‌లో పెట్టండి
- పరీక్షా కేంద్రం, నగరాల వారిగా వివరాలు ఇవ్వండి
- ఎన్‌టీఏకు సుప్రీంకోర్టు ఆదేశం
- తదుపరి విచారణ 2 నెల 22కు వాయిదా

**న్యూఢిల్లీ,జూలై18(నమస్తే ఉదయం):** నీట్-యూజీ పేపర్ లీకేజీ, పరీక్ష నిర్వహణలో అవకతవకలపై విచారణ జరుపుతోన్న భారత సర్వోన్నత న్యాయస్థానం.. సుప్రీం కోర్టు..పరీక్ష కేంద్రం, నగరాల వారీగా వాటి ఫలితాలు ప్రకటించాలని ఎన్‌టీఏను ఆదేశించింది. ఈ నెల 20వ తేదీ మధ్యాహ్నం 12 గంటలలోపు వాటిని వెబ్‌సైట్‌లో అందుబాటులో మిగతా.. 2లో

## పట్టాలు తప్పిన డిబ్రూగడ్ ఎక్స్‌ప్రెస్ రైలు




- నలుగురు మృతి...20మందికి పైగా గాయాలు

**లక్నో,జూలై18(నమస్తే ఉదయం):** మరోరైలు పట్టాలు తప్పింది. ఉత్తరప్రదేశ్‌లోని గోండా జిల్లాలో చండీగఢ్-డిబ్రూగఢ్ ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పింది. గురువారం మధ్యాహ్నం 2.35 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో నలుగురు ప్రయాణికులు మృతిచెందగా.. దాదాపు 20 మందికి పైగా గాయపడినట్లు యూపీ ఉపముఖ్యమంత్రి బ్రజేశ్ పాథక్ తెలిపారు. ఈ రైలు బుధవారం రాత్రి చండీగఢ్ స్టేషన్ నుంచి అస్సాంలోని డిబ్రూగఢ్‌కు బయల్దేరింది. గురువారం మధ్యాహ్నం యూపీలోని ఝులాహి రైల్వే స్టేషన్‌కు కొన్నికిలోమీటర్ల దూరంలో ప్రమాదానికి గురైంది. మిగతా.. 2లో

## రాష్ట్రంలో రుణమాఫీ పండగ

- సచివాలయం నుంచి అట్టహాసంగా ప్రారంభం
- పాస్‌బుక్కులే ప్రామాణికం... రేషన్ కార్డులు తనిఖీలకే పరిమితం
- తొలిదశలో 11.5 లక్షల మందికి లబ్ది
- లక్షలోపు రుణాలకు రూ.6,098 కోట్లు జమ
- ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కాంగ్రెస్‌కే సాధ్యం
- హామీ ఇచ్చిన వరంగల్‌లోనే రాహుల్ కృతజ్ఞతా సభ
- సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి




సచివాలయంలో మహిళా రైతులకు రుణమాఫీ చెక్కులు అందజేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మరియు అధికారులు.

- దేశానికే ఆదర్శంగా తెలంగాణ ప్రభుత్వం...
- రుణమాఫీతో 16 ఏళ్ల రాజకీయ జీవితంలో మరుపురాని రోజు
- రుణమాఫీకి పాసు బుక్‌నే కొలబద్ద...
- పదేళ్ల అధికారంలో కేసీఆర్ రూ.21 వేల కోట్లు మాఫీ చేయలేదు
- సోనియా, రాహుల్ ఇచ్చిన హామీని నెరవేర్చాం...
- నెలాఖరున వరంగల్‌లో రాహుల్ గాంధీకి కృతజ్ఞత సభ
- రైతులకు రుణమాఫీ చెక్కుల అందజేత
- వీడియో కాన్ఫరెన్స్‌లో వివిధ జిల్లాల రైతులతో రేవంత్ రెడ్డి మాటామంతీ

## మాట ఇచ్చాం... నిలబెట్టుకున్నాం...

### తొలిదశలో రూ.లక్ష వరకు

# రుణ మాఫీ

**హైదరాబాద్,జూలై18(నమస్తే ఉదయం):** రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ సచివాలయంలో ప్రారంభించారు. మొదటి విడతలో భాగంగా రూ.లక్ష లోపు రుణాలను మాఫీ చేయడం కోసం ఏకంగా రూ.6,098 కోట్లను ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేసింది. దీని ద్వారా 11.5 లక్షల మంది రైతులకు లబ్ది కలగనుంది. రెండో విడతలో భాగంగా రూ.లక్షన్నర రుణమాఫీని ఈ నెలాఖరులోపు చేయనున్నారు. ఇక ఆగస్టు నెల దాటక ముందే రూ.2 లక్షల రుణమాఫీని అమలు చేయనున్నారు. రైతుల రుణమాఫీ కోసం మొత్తంగా రూ.31 వేల కోట్లను ఖర్చు చేయనున్నారు. సచివాలయంలో గురువారం రుణమాఫీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పథకం ద్వారా లబ్ది పొందిన వివిధ జిల్లాల రైతులతో సీఎం రేవంత్ రెడ్డి ముఖాముఖిగా వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. పలుచోట్ల జిల్లాల్లో రైతు వేదికల్లో ఉన్న రైతులతో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడేలా ఏర్పాట్లు చేశారు. రైతులకు రుణమాఫీపై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. తమకు ఆనందంగా ఉందని, పలువురు రైతులు నేరుగా సిఎంకు వివరించారు. పదేళ్లుగా ఎదురుచూస్తున్నామని, ఇలా చేస్తారని ఊహించలేదన్నారు. రుణమాఫీపై సోనియా, రాహుల్ మాటకు కట్టుబడి నిర్ణయం తీసుకున్నామని

ఏఐసీసీ అధినేత రాహుల్ గాంధీకి కృతజ్ఞతగా లక్షలాది మంది రైతులతో వరంగల్ వేదికగా ఈ నెలాఖరున భారీ బహిరంగ సభ.

\- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



అన్నారు. వరంగల్ డిక్లరేషన్ మేరకు అమలు చేస్తున్నామని అన్నారు. ఈ క్రమంలో వరంగల్‌లో ఎక్కడైతే రాహుల్ హామీ ఇచ్చారో అక్కడే కృతజ్ఞత సబను ఏర్పాటు చేసి, రాహుల్‌ను ఆహ్వానిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, సిఎస్ శాంతికుమారి, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ మాట ఇస్తే శిలాశాసనమని మరోసారి రుజువైందని అన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ రుణమాఫీ అమలు చేస్తున్నామన్నారు. తొలివిడతగా రూ.1 లక్ష లోపు రైతు రుణాల మాఫీని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా 110 రైతు వేదికల్లోని రైతులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సచివాలయం నుంచి ఆయన మాట్లాడారు. మొత్తం 11.50 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.6,098 కోట్ల నగదు జమ చేసినట్లు తెలిపారు. ఆర్థికశాఖ ఇప్పటికే బ్యాంకులకు నగదు జమ చేసింది. గతంలో రుణమాఫీ అమలు చేస్తామని ఐదేళ్లు కాలయాపన చేశారు. గత ప్రభుత్వం మిగతా.. 2లో

" రుణ మాఫీతో తెలంగాణ రైతులు సంబరాలు చేసుకుంటున్నారు. గత ప్రభుత్వాలు చేయలేని పనిని.. కాంగ్రెస్ సర్కార్ చేసి చూపించిందని అనందం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్నదాతల రుణ మాఫీ సంబరాలు అంబరాన్నంటాయి. మొదటి విడత ప్రకటించిన జాబితాలో వారి రుణాలు మాఫీ అవుతుండడంతో రైతులు ఆనందంతో ఉప్పొంగి పోతున్నారు. పంట పొలాల్లోనే కేక్ కట్ చేసుకుని మిఠాయిలు పంచుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూ సంబరాలు జరుపుకుంటున్నారు. "



**హైదరాబాద్,జూలై18(నమస్తే ఉదయం):** ఇప్పటి వరకు ఆ మోడల్, ఈ మోడల్ అని పలువురు చెప్పుకున్నారు.... రూ.2 లక్షల రైతు రుణమాఫీతో ఇక నుంచి తెలంగాణ ప్రభుత్వం దేశానికి, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా, నమూనాగా నిలుస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. జడ్పీటీసీ సభ్యునిగా, శాసనమండలి సభ్యునిగా, ఎమ్మెల్యేగా, ఎంపీగా పార్లమెంట్‌లో సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో పని చేశానని తెలిపారు. తన 16 ఏళ్ల రాజకీయ జీవితంలో ఈరోజు మరుపురాని రోజని ముఖ్యమంత్రి భావోద్వేగానికి గురయ్యారు. రూ.2 లక్షల రుణమాఫీకి సంబంధించిన కార్యక్రమాన్ని రాష్ట్ర సచివాలయంలో గురువారం సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని 577 రైతు వేదికల్లోని అన్నదాతలు, రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఆయా రైతు వేదికల వద్దనున్న రైతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి స్వయంగా మాట్లాడారు. అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ 2002, మే 6వ తేదీన వరంగల్లో రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ ప్రకటించారని, నాడే రూ.2 లక్షల రుణమాఫీకి హామీ ఇచ్చామని గుర్తు చేశారు. 2023, సెప్టెంబరు 17వ తేదీన కాంగ్రెస్ అగ్ర నేత సోనియా గాంధీ ఆరు గ్యారంటీలతో పాటు రైతు రుణమాఫీ హామీ ఇచ్చారని తెలిపారు. కాంగ్రెస్ అగ్ర నేతల హామీ ప్రకారం.. మంత్రివర్గ సహచరులు, అధికారుల సహకారంతో రుణమాఫీ హామీని నిలబెట్టుకున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. కాంగ్రెస్ మాట ఇస్తే శిలా శాసనమని రుణమాఫీతో మరోసారి నిరూపణ అయిందని ముఖ్యమంత్రి అన్నారు. అరవై సంవత్సరాల ప్రజల ఆకాంక్షను గుర్తించి 2004లో కరీంనగర్ సభలో సోనియా గాంధీ తెలంగాణ ఏర్పాటుకు హామీ ఇచ్చారని, ఎక్కువ ఎంపీ సీట్లున్న ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయంగా తీవ్రంగా నష్టపోతామని తెలిసినా ఇచ్చిన మాట మేరకు తెలంగాణ ఇచ్చారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు.మాట తప్పని,మడమ తిప్పని నాయకురాలిగా, తెలంగాణ ప్రజలు శాశ్వతంగా గుర్తుపెట్టుకునేలా సోనియా గాంధీ రాష్ట్రాన్ని ఇచ్చారని ముఖ్యమంత్రి కొనియాడారు. రైతుల అనుమతితో తాను, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఢిల్లీ వెళ్లి సోనియా గాంధీకి, రాహుల్ గాంధీకి కృతజ్ఞతలు తెలుపుతామని అన్నారు. ఏ వరంగల్ ఆర్ట్స్ కళాశాల మైదానంలో మిగతా.. 2లో




### కుక్కల దాడి ఘటనపై

## హైకోర్టు ఆగ్రహం

- చిన్నారులపై దాడులను నియంత్రించాలని ఆదేశం
- షెల్టర్ హోమ్‌లకు తరలించే ఆలోచన చేయాలని సూచన
- చిన్న పిల్లలను రక్షించే మార్గాలు అన్వేషించాలని ఆదేశం

**హైదరాబాద్,జూలై18(నమస్తే ఉదయం):** చిన్నారులపై వీధి కుక్కల దాడిపై హైకోర్టు మరోసారి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. చిన్నారులపై కుక్కల దాడిని ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. వీధి కుక్కల బారి నుంచి పిల్లలను రక్షించేందుకు మిగతా.. 2లో

### కవితకు ఎయిమ్స్‌లో

## పరీక్షలకు కోర్టు ఆదేశం

- జ్యుడీషియల్ కస్టడీ జులై-22 వరకు పొడిగింపు

**న్యూఢిల్లీ,జూలై18(నమస్తే ఉదయం):** ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయ్యి తీహార్ జైలులో ఉన్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఎయిమ్స్‌లో చికిత్స పరీక్షలు నిర్వహించాలని కోర్టు ఆదేశించింది. అలాగే కవిత జ్యుడీషియల్ కస్టడీ జులై-22 వరకు మరోసారి మిగతా.. 2లో



### డీఎస్సీ వాయిదాపై

## హైకోర్టులో విచారణ

- కేసేసిన పదిమందిలో ఒక్కరు కూడా ? హాల్‌టిక్కెట్లు ఇవ్వరా
- ప్రశ్నించిన హైకోర్టు... ఆగస్ట్ 28కి వాయిదా

**హైదరాబాద్,జూలై18(నమస్తే ఉదయం):** డీఎస్సీ వాయిదా వేయాలంటూ హైకోర్టులో కేసు వేసిన పదిమందిలో ఒక్కరు కూడా డిఎస్సీ మిగతా.. 2లో







## ప్రీ-లాంచ్ ఆఫర్ పేరుతో మోసం

- 60కోట్లు వసూలు చేసిన జిఎస్సార్ గ్రూప్
- ఎండీ గుంటుపల్లి శ్రీనివాస్‌రావు అరెస్ట్

**హైదరాబాద్,జూలై18(నమస్తే ఉదయం):** ప్రీ-లాంచ్ ఆఫర్ పేరుతో మోసానికి పాల్పడిన జీఎస్ఆర్ ఇన్‌ఫ్రా గ్రూప్ కేసును సైబరాబాద్ పోలీసులు ఛేదించారు. సంస్థ ఎండీ గుంటుపల్లి శ్రీనివాస్‌రావును గురువారం అరెస్ట్ చేశారు. కొల్లూరులో తక్కువ ధరకే విల్లాలు అంటూ ప్రీ-లాంచ్ పేరుతో జీఎస్ఆర్ సంస్థ ప్రచారం చేసింది. దీంతో కొనుగోలు ముందుకొచ్చిన వారి నుంచి దాదాపు రూ.60 కోట్లు వసూలు చేశారు. మూడేళ్లలో విల్లాలను అప్పగిస్తామని లేకపోతే 24శాతం వడ్డీతో చెల్లించిన డబ్బును తిరిగిస్తామని హామీ ఇచ్చారు. మూడేళ్లు గడిచినా డబ్బు తిరిగి ఇవ్వకపోవడంతో బాధితులు సంస్థపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు తాజాగా సంస్థ ఎండీని అదుపులోకి తీసుకున్నారు.



### రుణమాఫీ నిధులను

## ఇతర అప్పులకు వాడొద్దు

- నిర్దేశించిన లక్ష్యం మేరకే ఉపయోగించాలి
- బ్యాంకర్లకు డిప్యూటీ సీఎం భట్టి సూచన
- రుణమాఫీపై బ్యాంకర్లతో సమీక్ష

**హైదరాబాద్, (నమస్తే ఉదయం):** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసే నిధులను రుణమాఫీకే వినియోగించాలని.. ఇతర అప్పులకు ఎట్టి పరిస్థితుల్లోనూ జమ చేయొద్దని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క బ్యాంకర్లకు సూచించారు. ఈ విషయంలో రైతులను ఇబ్బంది పెట్టొద్దన్నారు. కేవలం వ్యవసాయ రుణాలను మాఫీ చేస్తున్నందున వాటికే జమచేయాలన్నారు.వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో మిగతా.. 2లో

### 23 నుంచి

## శాసనసభ సమావేశాలు

- జులై 25 లేదా 26వ తేదీల్లో బడ్జెట్

**హైదరాబాద్,జూలై18(నమస్తే ఉదయం):** శాసనసభ, మండలి సమావేశాలకు నోటిఫికేషన్ జారీ అయింది. ఈ నెల 23 నుంచి శాసనసభ, 24 నుంచి శాసనమండలి సమావేశాలు ప్రారంభం మిగతా.. 2లో



## కుక్కల దాడి ఘటనపై హైకోర్టు ఆగ్రహం

(మొదటిపేజీ తరువాత)

పరిష్కార మార్గాలను అన్వేషించాలని కోర్టు ఆదేశించింది. వచ్చే వాయిదాకు పరిష్కార మార్గాలతో రావాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.జీహెచ్‌ఎంసీ పరిధిలో 3లక్షల 80 వేల వీధికుక్కలు ఉన్నట్లు ప్రభుత్వం పేర్కొంది. వాటిని సంరక్షణ కేంద్రాలకు తరలించడం సాధ్యం కాదని తెలిపింది. రహదారులపై వ్యర్థాల వల్లే కుక్కల స్వైరవిహారం ఎక్కువైందని కోర్టు పేర్కొంది. వ్యర్థాలను నిర్మూలించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను వచ్చే వారానికి కోర్టు వాయిదా వేసింది. కుక్కల దాడిలో చిన్నారి మృతి చెందిన ఘటనపై గురువారం హైకోర్టులో విచారణ జరిగింది. జవహర్‌నగర్‌లో కుక్కల దాడిలో సంవత్సరం న్నర బాలుడు మృతిచెందిన విషయం తెలిసిందే. దీనిపై ఈరోజు హైకోర్టులో విచారణకు రాగా... వీధి కుక్కల దాడి ఘటనలను నివారించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని ప్రభుత్వాన్ని ధర్మాసనం ప్రశ్నించింది. జీహెచ్‌ఎంసీ వ్యాప్తంగా 3.79 లక్షల వీధి కుక్కలు ఉన్నాయని అడ్వకేట్ జనరల్ తెలిపారు. కుక్కల దాడి ఘటనలు నివారించేందుకు స్టేట్ లెవెల్ కమిటీలు ఏర్పాటు చేశామని ప్రభుత్వం వెల్లడించారు. హైదరాబాదులో ఆరు కేంద్రాల వద్ద కుక్కలకు స్టెరిలైజేషన్ చేస్తున్నామని హైకోర్టుకు ప్రభుత్వం తెలియ జేసింది. ఒక్కో కేంద్రం వద్ద సుమారు రోజుకు 200 కుక్కలకు స్టెరిలైజేషన్ ఉంటుందన్నారు. అయితే స్టెరిలైజేషన్ ద్వారా దాడి ఘటనలను ఎలా ఆపుతారని హైకోర్టు మరో ప్రశ్న వేసింది. షెల్టర్ హోమ్స్‌కు తరలిస్తే సమస్య పరిష్కారం అవుతుందని ఎనిమల్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. వీధి కుక్కల బెడద ఉన్న ప్రాంతాల ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించడానికి కాల్ సెంటర్ లేదా టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేసి తక్షణ చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. జీహెచ్‌ఎంసీ పరిధిలోని అన్ని అర్బన్ హెల్త్ సెంటర్లు, రాష్ట్రంలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రుల్లో కుక్కలు దాడులు చేస్తే తక్షణం అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని వైద్యా రోగ్య శాఖను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## కవితకు ఎయిమ్స్‌లో పరీక్షలకు కోర్టు ఆదేశం

(మొదటిపేజీ తరువాత)

న్యాయస్థానం పొడిగించింది. కవిత .అనారోగ్యంతో బాధపడుతున్న సంగతి తెలిసిందే. జ్వరంతో బాధపడుతున్న ఆమెను మంగళవారం ఢిల్లీలోని దీన్ దయాల్ ఆస్పత్రికి తరలించి సుమారు రెండు గంటలపాటు చికిత్స చేయగా కుదుటపడ్డారు. ఆస్పత్రి నుంచి మళ్లీ తీహార్ జైలుకు తరలించారు. కాగా.. కవితకు వైద్య పరీక్షల కోసం ట్రయల్ కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా..న్యాయస్థానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ఎయిమ్స్ ఆస్పత్రిలో కవితకు వైద్య పరీక్షలు నిర్వహించాలని అధికారులకు.. కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. వైద్య పరీక్షలు అనంతరం నివేదికను కోర్టుకు అందించాలని కోర్టు సూచించింది. కాగా.. కవిత జ్యుడిషియల్ కస్టడీ ముగియగా.. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జైలు అధికారులు రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరిచారు. ఈ క్రమంలో తనకు ఎదురవుతున్న ఆరోగ్య సమస్యలను, పరీక్ష ఫలితాల్లో వ్యత్యాసాలను మొత్తం పూసగుచ్చినట్లుగా న్యాయమూర్తి దృష్టికి కవిత తీసుకొచ్చారు. అస్వస్థత కారణంగా ఇటీవలే దీన్ దయాళ్ ఆసుపత్రిలో కవితకు పరీక్షలు నిర్వహించి నట్లుగా కోర్టుకు సీబీఐ, ఈడీ తరఫున లాయర్లు వివరించారు. గురువారం విచారణ సందర్భంగా ప్రైవేట్ ఆస్పత్రిలో చెకప్ కోసం కవిత తరపున న్యాయవాదులు దరఖాస్తు చేసుకున్నారు. అయితే.. ఎయిమ్స్‌లో కవిత ఆరోగ్య పరీక్షలకు న్యాయస్థానం ఆదేశించింది. పరీక్షల అనంతరం ఇందుకు సంబంధించి పూర్తి నివేదికను కోర్టుకు సమర్పించాల్సి ఉంటుంది. ఆ తర్వాత కోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందా..? అనేదానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. మరోవైపు.. ఇవాళ లేదా రేపు కవితను కలవడానికి బీఆర్ఎస్ అగ్రనేతలు కేటీఆర్, హరీష్ రావు ఢిల్లీ వెళ్లనున్నట్లు తెలుస్తోంది.

## డీఎస్సీ వాయిదాపై హైకోర్టులో విచారణ

(మొదటిపేజీ తరువాత)

విద్యార్థులు కాదని తేలింది. వారు హైకోర్టుకు హాల్ టిక్కెట్లు అందించకపోవడంపై హైకోర్టు విస్మయం వ్యక్తం చేసింది. డిఎస్సీ వాయిదాపై హైకోర్టు విచారణ జరిగింది. పదిమంది నిరుద్యోగులు పిటిషన్ దాఖలు చేశారు.నిరుద్యోగుల తరఫున సీనియర్ అడ్వకేట్ రవిచందర్ వాదించారు. నోటిఫికేషన్‌కు.. పరీక్షకు మధ్య 4 నెలల సమయం మాత్రమే ఇచ్చారన్నారు. ఈ నాలుగు నెలల వ్యవధిలో పరీక్షను వాయిదా వేయాలని నిరుద్యోగులు అనేక ఆందోళనలు చేశారని రవిచందర్ తెలిపారు. గ్రూప్-1 పరీక్షను కూడా ఇదే రీతిలో నిర్వహించి అభ్యర్థులను గందరగోళానికి గురి చేశారన్నారు. నిరుద్యోగులు ఈ నాలుగు నెలల వ్యవధిలో అనేక పరీక్షలు రాశారన్నారు. ఫిబ్రవరిలో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారని.. జూన్ 3న టెట్ పరీక్షలు నిర్వహించారన్నారు. ప్రభుత్వం తరఫున అడిషనల్ అడ్వకేర్ జనరల్ రజనీకాంత్ రెడ్డి వాదనలు వినిపించారు. పదిమంది కోసం 2.45 లక్షల మంది నిరుద్యోగులను బలి చేయలేమని పేర్కొన్నారు. టెట్ పరీక్షకు డీఎస్సీకి దాదాపు నాలుగు నెలల సమయం ఉందన్నారు. పరీక్షల కోసం లక్షల మంది నిరుద్యోగులు ప్రిపేర్ అయ్యారన్నారు. పిటిషన్ వేసిన పదిమంది డిఎస్సీ ఎగ్జామ్కు అప్లై చేశారా? అనిహై కోర్ట్ ప్రశ్నించింది. గ్రూప్ 1తో పాటు డిఏవో పాటు డీఎస్సీ కి అప్లై చేశారని పిటిషనర్ల తరుపు న్యాయవాది వెల్లడించారు. డీఎస్సీ హాల్ టికెట్లు సబ్మిట్ చేయకపోవడంపై హైకోర్టు అభ్యంతరం తెలిపింది. పదిమంది పిటిషన్ వేసి ఒకరు కూడా డీఎస్సీ హాల్ టికెట్‌ను ఎందుకు సబ్‌మిట్ చేయలేదని ప్రశ్నించింది. తదుపరి విచారణ ఆగస్టు 28కి హైకోర్టు వాయిదా వేసింది. అయితే డీఎస్సీ పరీక్షలు నేటి నుంచి ప్రారంభం అయ్యాయి. ఆగస్ట్ 5కి ముగియనున్నాయి.

## రుణమాఫీ నిధులను ఇతర అప్పులకు వాడొద్దు

(మొదటిపేజీ తరువాత)

కలిసి ప్రజాభవన్‌లో బ్యాంకర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. రైతు రుణమాఫీ దేశంలోనే చరిత్రాత్మక నిర్ణయమని చెప్పారు. రూ.2లక్షల రుణమాఫీ పథకం ద్వారా ఒకేసారి రూ.31వేల కోట్లు ఏ రాష్ట్రంలోనూ మాఫీ చేయలేదన్నారు. ఆగస్టు నెల దాటకముందే రుణమాఫీ కింద రూ.31వేల కోట్ల నిధులను విడుదల చేస్తాం. గురువారం సాయంత్రం 11 లక్షలకు పైగా రైతులకు రూ.6వేల కోట్లు విడుదల చేస్తున్నాం. ఈ నెలలలోనే రెండో దఫా రూ.లక్షన్నర వరకు బకాయి ఉన్న రైతులకు, ఆ తర్వాత రూ.2లక్షల వరకు రుణాలకు నిధులు విడుదల చేస్తాం అన్నారు. రూ.2 లక్షలకు పైబడి రుణం ఉన్న రైతులతో బ్యాంకర్లు మాట్లాడి మిగిలిన మొత్తాన్ని రికవరీ చేసుకోవాలి. ప్రభుత్వం మంజూరు చేసే రూ.2లక్షలు కలిపి మొత్తంగా ఏ రైతూ రుణ బకాయి ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అధికారంలోకి వచ్చేముందు పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేతగా నేను రైతు రుణమాఫీ గ్యారంటీ కార్డుపై సంతకం చేసి ప్రచారంలోకి వెళ్లాం. ఇచ్చిన మాటకు కట్టుబడి తూచా తప్పకుండా రైతు రుణమాఫీని అమలు చేసి చూపిస్తున్నాం అని అన్నారు. రూ.31వేల కోట్ల నిధులను 40లక్షల బ్యాంకు ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం జమ చేస్తుంది. దేశ బ్యాంకింగ్ రంగంలో ఇంత పెద్ద మొత్తంలో ఒకేసారి రికవరీ కావడం ఓ చరిత్ర. రైతు రుణమాఫీ కింద వచ్చిన నిధులను బ్యాంకర్లు జమ చేసుకొని.. భవిష్యత్తు అవసరాల కోసం రైతులకు వెంటనే రుణాలు మంజూరు చేయాలి. రుణాలు ఇచ్చే విషయంలో ఎక్కడా అశ్రద్ధ చూపొద్దు. లీడ్ బ్యాంకు పెద్దన్న పాత్ర పోషించాలని భట్టి విక్రమార్క సూచించారు.

## 23 నుంచి శాసనసభ సమావేశాలు

(మొదటిపేజీ తరువాత)

కానున్నాయి. శాసనసభ సమావేశాల నేపథ్యంలో జులై 25 లేదా 26వ తేదీల్లో కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. పది రోజుల పాటు అసెంబ్లీ నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ పది రోజుల్లో రైతు భరోసా, కొత్త ఆర్ఓఆర్ చట్టం, తెలంగాణ లోగో మార్పు, తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుతో పాటు పలు బిల్లులపై అసెంబ్లీలో చర్చించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో గత కొద్ది రోజుల నుంచి డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ఆయా శాఖల అధికారులతో వరుసగా చర్చలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఏయే శాఖలకు కేటాయింపులు ఎలా జరపాలనే అంశంపై అధికారులు సుదీర్ఘ కసరత్తు చేస్తున్నారు. దీనికితోడు కేంద్ర బడ్జెట్ తరవతనే బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. కేంద్రం కేటాయింపులను సరిచూసి బడ్జెట్ పెట్టే యోచనలో ఉన్నారు.

## ఇకపై శ్రీవాణి ఆఫ్ లైన్ టికెట్ల కోటా.... రోజుకు 1000 మాత్రమే.!

(మొదటి పేజీ తరువాయి)

ఆఫ్‌లైన్‌లో 1000 టికెట్లు మాత్రమే జారీ చేయనున్నారు.తిరుమల గోకులం విశ్రాంతి భవనంలో 900 శ్రీవాణి టికెట్లను మొదట వచ్చిన వారికి మొదట ప్రాతిపదికగా ఇస్తారు.మిగిలిన 100 టికెట్లను శ్రీవాణి దాతలకు విమానాశ్రయంలో కరెంట్ బుకింగ్ కౌంటర్‌లలో అందుబాటులో ఉంచారు.బోర్డింగ్ పాస్ ద్వారా తిరుపతి ఎయిర్‌పోర్ట్ కౌంటర్‌లో మాత్రమే ఈ ఆఫ్‌లైన్ టికెట్లు జారీ చేస్తారు.భక్తులు ఈ విషయాన్ని గమనించాలని తితిదే కోరింది.

# రాష్ట్రంలో రుణమాఫీ పండగ

(మొదటిపేజీ తరువాత)

రుణమాఫీ పథకం సరిగా అమలు చేయలేదు. రైతు డిక్లరేషన్‌లో భాగంగా రైతులకు రుణమాఫీ చేస్తున్నాం. ఇంతకుముందు చెప్పినట్లుగానే ఈ నెలాఖరు నాటికి రూ.లక్షన్నర వరకు ఉన్న రైతు రుణాలను మాఫీ చేస్తాం. పాస్‌బుక్ ఆధారంగానే రుణమాఫీ ఉంటుంది. కుటుంబాన్ని నిర్ధారించేందుకే రేషన్ కార్డు ప్రామాణికం. రుణాలు తీసుకున్న దాదాపు 6.36 లక్షల మందికి రేషన్ కార్డులు లేవు. అందుకే పాస్‌బుక్ ఆధారంగా రుణమాఫీ చేస్తున్నాం అని వివరించారు. గత ప్రభుత్వం రూ.7లక్షల కోట్లు అప్పులు చేసింది. దీనికి ప్రతి నెలా రూ.7వేల కోట్లు వడ్డీ చెల్లిస్తున్నాం. జీతాలు, పింఛన్ల కోసం రూ.5వేల కోట్లు కేటాయిస్తున్నాం. అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే వివిధ పథకాల కోసం రూ.29 వేల కోట్లు ఖర్చు చేశాం. ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. వ్యవసాయం దండగ కాదు.. పండుగ అని నిరూపించాం. మొత్తం మూడు విడతల్లో రూ.31 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. మూడు దశల్లో రుణాల మాఫీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రెండో విడత రుణమాఫీకి రూ.8వేల కోట్లు అవసరమని అంచనా. రూ.లక్షన్నర నుంచి రూ.2లక్షల వరకు ఉన్న రైతు రుణాలను ఆగస్టు 15లోపు జమ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మూడో విడత రుణమాఫీకి రూ. 15వేల కోట్లు అవసరమని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. ఇది చారిత్రాత్మకరోజని, ఇది రైతులకు పండుగరోజని అన్నారు. ఇబ్బందులు ఎదురైనా, జనాలు అపహాస్యం చేసినా రైతుల రుణమాఫీ చేస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేస్తోందని.. బృహత్తర కార్యక్రమాన్ని కాంగ్రెస్ చేసి చూపించిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సలహాదారు కె. కేశవరావు ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి,




ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. రైతు రుణమాఫీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుండడంతో గాంధీ భవన్ లో భారీగా సంబరాలు జరిగాయి. ప్రభుత్వం రూ.2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేస్తున్న సందర్భంగా బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకొని కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షి, ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ, ఫిషర్మెన్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి, డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి, అధికార ప్రతినిధులు సత్యం శ్రీరంగం, కమల్ తదితరులు పాల్గొన్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా రైతులు సంబరాలు జరుపుకున్నారు. సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటాల కు పాలాభిషేకం నిర్వహించారు.కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు తొలిదశలో రైతులకు లక్ష వరకు రుణమాఫీ చేస్తుండటంతో ఘనంగా సంబరాలు చేసుకుంటున్నారు. బ్యాంకుల్లో రుణమాఫీ నగదు జమ చేయడంతో మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు లబ్దిదారులతో కలిసి సంబరాలు చేసుకున్నారు. రైతు కుటుంబాన్ని గుర్తించడానికి ఆహార భద్రతాకార్డు వివరాలు ప్రామాణికంగా రుణమాఫీ ఉంటుందని ప్రభుత్వం మార్గదర్శకాల్లో పేర్కొంది. ాష్ట్రంలో



ఉన్న షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, జిల్లా సహకారం కేంద్ర బ్యాంకుల నుంచి రైతులు తీసుకున్న పంట రుణాలకు ఈ పథకం వర్తించనుంది. పథకం అమలు కోసం ప్రతి బ్యాంకులో ఒక నోడల్ అధికారిని నియమించగా, ఆ అధికారి నేషనల్ ఇన్‌ఫర్మేటిక్ సెంటర్‌కు సమన్వ యకర్తగా వ్యవహరించనున్నారు. డిసెంబరు 12, 2023 నాటికి రైతుకు ఉన్న రుణం, లేక రెండు లక్షల వరకు ఏది తక్కువైతే దాన్ని పొందేందుకు రైతులు అర్హులు. అలాగే రెండు లక్షల మించిన రుణం ఉన్న రైతులు ఆపైన ఉన్న రుణాన్ని మొదట చెల్లించాల్సి ఉంటుందనే నిబంధన ఉండగా, ఆ తరువాతనే రుణమాఫీ పొందే వెసులుబాటు కల్పించింది.


# తొలిదశలో రూ.లక్ష వరకు రుణ మాఫీ

(మొదటిపేజీ తరువాత)

రుణమాఫీ హామీ ఇచ్చామో అక్కడే కృతజ్ఞత సభ పెడతామని, ఆ సభకు రాహుల్ గాంధీని ఆహ్వానించి రాష్ట్ర రైతుల తరఫున ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.మిగులు రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణలో పదేళ్ల అధికారంలో ఉన్న కేసీఆర్ రుణమాఫీ విషయంలో రెండుసార్లు మాట తప్పారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. రూ.లక్ష రుణమాఫీతో తొలిసారి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ రూ.16 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని, అయిదేళ్లలో దఫాదఫాలుగా కేవలం రూ.12 వేల కోట్లు మాత్రమే మాఫీ చేశారని మండిపడ్డారు. రూ.లక్ష రుణమాఫీతో రెండోసారి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ రూ.12 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని చెప్పి దఫాదఫాలుగా కేవలం రూ.9 వేల కోట్లు మాత్రమే చేశారని, మొత్తంగా పదేళ్లలో రూ.21 వేల కోట్లకు మించి రుణమాఫీ చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఒకే సారి రుణమాఫీ చేయకపోవడం తో వడ్డీలు మిగిలిపోయి రైతుల అప్పులు తీరలేదన్నారు. రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఉన్నా కేసీఆర్ ప్రజలకిచ్చిన మాటను నెరవేర్చలేదని విమర్శించారు. తాము ఒకేదఫా రూ.2 లక్షల మేర రుణాలను మాఫీ చేస్తున్నామన్నారు. తొలి విడతగా 0 నుంచి రూ.1 లక్ష వరకు ఉన్న రుణాలకు రూ.6,098 కోట్లను విడుదల చేశామని ముఖ్యమంత్రి వెల్లడించారు. రెండో విడతగా 0 నుంచి రూ.1.50 లక్షల వరకు ఉన్న రైతులకు, మూడో విడతగా 0 నుంచి రూ.2 లక్షల వరకు రుణాలను మాఫీ చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ఆగస్టు నెల పూర్తికాక ముందే రూ.31 వేల కోట్లను రైతు రుణ ఖాతాల్లో వేసి రుణ విముక్తులను చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. తమ ప్రభుత్వం డిసెంబరు ఏడో తేదీనే ప్రమాణ స్వీకారంచేసినా, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించిన డిసెంబరు 9వ తేదీని పరిగణనలోకి తీసుకొని రుణమాఫీ చేస్తున్నామని తెలిపారు. డిసెంబరు 9న మరో పండుగ ఉందని, తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ పుట్టిన రోజు డిసెంబరు 9వ తేదీనేనని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. అందుకే 2018 డిసెంబరు 12 నుంచి 2023, డిసెంబరు 9 వరకు తీసుకున్న రుణాలను మాఫీ చేస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు.

రుణమాఫీకి రేషన్ కార్డు ఉండాలనే అపోహను కొందరు సృష్టిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. రేషన్ కార్డు అనేది కేవలం కుటుంబాన్ని గుర్తించడానికి మాత్రమేనన్నారు. రుణమాఫీకి రేషన్ కార్డు ప్రాతిపదిక కాదని, రుణమాఫీకి పాస్ బుక్‌నే కొలబద్ద అని ముఖ్యమంత్రి తెలిపారు.భూమి ఉండి, ఆ భూమికి పాసు బుక్ ఉండి, పాసు బుక్‌పై రుణం తీసుకుంటే దానిని మాఫీ చేస్తామని ముఖ్యమంత్రి వివరించారు. ఈ విషయంలో కొందరు దొంగలు చేసే దొంగ మాటలను నమ్మొద్దని, దీనిపై అవగాహన కల్పించాలని ఆయన అధికారులు, రైతు వేదికల్లోని రైతులను కోరారు. రుణమాఫీకి సంబంధించి విద్యలేని, సాంకేతిక నైపుణ్యం లేని రైతులెవరికైనా సమస్యలు తలెత్తితే బ్యాంకు అధికారులను సంప్రదించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.

ఆ సమస్యలు పరిష్కరించి రుణమాఫీ చేయాలని తాము బ్యాంకు అధికారులను కోరామని, అందుకు వారు అంగీకరించారని, అలా అంగీకరించినందుకు బ్యాంకు




అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతు ఖాతాల్లోకి రుణమాఫీ సొమ్ము చేరేలా చూడాలని ముఖ్యమంత్రి కోరారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా మంచి రైతు అని, ఆయన స్వయంగా వ్యవసాయం చేస్తారని, ఏ సమయం వచ్చినా, సందర్భం వచ్చినా రైతు సమస్యలపైనే మాట్లాడుతుంటారని కొనియాడారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పాదయాత్ర చేసి రైతు సమస్యలను తెలుసుకున్నారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. తెలంగాణ ఏర్పడినప్పుడు ఏడాదికి రూ.6,500 కోట్ల వడ్డీలు కట్టాల్సి ఉంటే, గత ప్రభుత్వం చేసిన రూ.ఏడు లక్షల కోట్ల అప్పులతో ఇప్పుడు నెలకు రూ.7 వేల కోట్లు వడ్డీలు చెల్లించాల్సి వస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం జీతాలు సరిగా ఇవ్వలేక పోయిందని, ఆర్థిక ఇబ్బందులున్నా ఎనిమిది నెలల కాలంలోనే రూ.29 వేల కోట్ల విలువైన సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని, ఇప్పుడు రుణమాఫీ చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. రుణమాఫీ చేయలేమంటూ మాకు సవాల్ విసిరిన వారిని రాజీనామా చేయమని తాము అడగమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గాంధీ కుటుంబం మాట ఇస్తే తప్పదని సవాళ్లు విసిరిన వారు గుర్తు పెట్టుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.

రైతు రుణమాఫీ హామీ ఇచ్చి నిలుపుకున్నందున సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలకు ధన్యవాదాలు తెలుపుదామా అని ముఖ్యమంత్రి రైతు వేదికల్లో ఉన్న రైతులను అడిగారు. అందుకు సమ్మతిస్తూ అంతా చప్పట్లతో ఆమోదం తెలపడంతో సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గేలకు కృతజ్ఞత తీర్మానాన్ని ఆమోదించారు.

త్వరలోనే మంత్రివర్గ సహచరులతో కలిసి ఢిల్లీ వెళ్లి రాహుల్ గాంధీని వరంగల్ కృతజ్ఞత సభకు ఆహ్వానిస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు. రూ.లక్ష రుణమాఫీ అయిన పది మంది రైతులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా చెక్కులను అందజేశారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలానికి చెందిన మలిపెద్ది చెన్నమ్మ (తొమ్మిదిరేకుల గ్రామం), జర్పుల శంకర్ (చౌలపల్లి), కందుకూరు మండలానికి చెందిన చింతకింది భిక్షపతి (లేమూరు), బండి జగదాంబ (గూడూరు), ఎర్రా అండాలు (ముచ్చెర్ల), క్యాతరమోని మల్లయ్య (పెద్ద ఎల్కచర్ల-జిల్లేడ్ చౌదరిగూడ మండలం), గొడుగు చెన్నయ్య (అగిర్యాల-కొందుర్గ్ మండలం), మారమోని యాదమ్మ (తుమ్మలూరు-మహేశ్వరం మండలం), అరకోటం శారద (ముక్తమదారం-కడ్తాల్ మండలం), విట్యాల అండాలు (కృష్ణ నగర్-ఫరూఖ్ నగర్ మండలం), మల్లిగారి మాణిక్య రెడ్డి (గోపులారం-శంకర్‌పల్లి మండలం) రుణమాఫీ చెక్కులు అందుకున్నారు. రుణమాఫీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు వేదికల వద్ద ఉన్న రైతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఖమ్మం జిల్లా వి.వెంకటాయపాలెం నుంచి కుతుంబాక సీతారాం, నాగర్ కర్నూల్ జిల్లా రామాపురం నుంచి రాములమ్మ, నల్గొండ జిల్లా నుంచి తిప్పర్తి రాజు, సంగారెడ్డి నుంచి కర్రోళ్ల శివయ్య, నారాయణపేట జిల్లా ధన్వాడ నుంచి కురువ లక్ష్మి, నిజామాబాద్ జిల్లా బోధన్ నుంచి రవి, ఆదిలాబాద్ జిల్లా తాంసీ నుంచి గుర్రి మహేందర్ తదితరులు సీఎంతో మాట్లాడారు.రుణమాఫీ చేసినందుకు సంతోషం వ్యక్తం చేసిన రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## 20 లోగా 'నీట్' ఫలితాలు ప్రకటించండి

(మొదటిపేజీ తరువాత)

ఉంచాలని పేర్కొంది. 'నీట్- యూజీ' సంబంధిత పిటిషన్‌లను జులై 22న తిరిగి విచారిస్తామని సుప్రీం కోర్టు పేర్కొంది. పరీక్ష కేంద్రాల వారీగా ఫలితాలను వెల్లడించేటప్పుడు విద్యార్థుల వివరాలను కనిపించకుండా చూడాలని సూచించింది. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్-యూజీ పేపర్ లీకేజీ వ్యవహారంపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. విస్తృత స్థాయిలో పరీక్ష పవిత్రత దెబ్బతిన్నదని గుర్తిస్తేనే రీటెస్ట్‌కు ఆదేశించగలమని సందర్భంగా స్పష్టం చేసింది.

ఈ సందర్భంగా తీవ్ర వాదనలు కొనసాగాయి. ప్రాథమిక ఆధారాల ప్రకారం, ప్రశ్నపత్రం లీకేజీ కేవల పట్నా, హజారీబాగ్‌లకే పరిమితమైనట్లు కనిపిస్తోందని కోర్టు పేర్కొంది. అయితే, గుజరాత్‌లో అలాంటిదేమీ జరగలేదని చెప్పలేమని అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో పేపర్ లీక్ కొన్ని కేంద్రాలకే పరిమితమైందా? లేదా ఇతర కేంద్రాలు, దేశవ్యాప్తంగా వ్యాపించిందా? అనే విషయాలు తెలిసేందుకు ఫలితాలకు సంబంధించిన పూర్తి సమాచారం అందుబాటులో ఉంచడం కీలకమని వ్యాఖ్యానించింది.

అయితే, విద్యార్థుల గోప్యత దృష్ట్యా వారి వివరాలు కనిపించడకుండా ఉంచాలని తెలిపింది.



## పట్టాలు తప్పిన డిబ్రూగఢ్ ఎక్స్‌ప్రెస్ రైలు

(మొదటిపేజీ తరువాత)

నాలుగు ఏసీ బోగీలు సహా 12 బోగీలు పట్టాలు తప్పాయి. ఒక పక్కకు ఒరిగిపోయాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

సమాచారమందుకున్న స్థానిక పోలీసులు, అధికారులు వెంటనే అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. 15 అంబులెన్స్‌లు, మెడికల్ బృందాన్ని సిద్ధంగా ఉంచారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదం గురించి తెలియగానే యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సంబంధిత యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. సహాయక చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు. అటు అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ కూడా దీనిపై స్పందించారు. పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రమాదం కారణంగా ఈ మార్గంలో ఇతర రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కనీసం 13 రైళ్లను దారి మళ్లించినట్లు రైల్వే శాఖ అధికారులు వెల్లడించారు. కొన్ని రైళ్లను రద్దు చేశారు.

## రైతుబంధు డబ్బులే రుణమాఫీకి..!

### 7వేల కోట్లు రుణమాఫీకి మళ్లించారన్న కెటిఆర్

హైదరాబాద్,జూలై18 (నమస్తే ఉదయం):

రుణమాఫీ పేరిట రేవంత్ సర్కార్ మరోసారి తెలంగాణ రైతులను మోసం చేస్తోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. ఈ మేరకు ఎక్స్(ట్విటర్) వేదికగా పోస్టు చేశారు. రైతుబంధు కింద జూన్ నెలలో ఇవ్వాల్సిన నిధుల నుంచే రూ.7000 కోట్లు రుణమాఫీకి దారి మళ్లించారని ఆరోపించారు. రైతుబంధు డబ్బు నుంచి కొంత మొత్తం విదిల్చి రుణమాఫీ చేస్తున్నట్లు చెబుతున్నారన్నారు. 40 లక్షల మందికి పైగా రైతులు రూ.లక్ష వరకు రుణాలు తీసుకుంటే కేవలం 11 లక్షల మందినే ఎలా ఎంపిక చేస్తారని ప్రశ్నించారు. 2014, 2018లో కేసీఆర్ సర్కార్ రుణమాఫీతో పోలిస్తే పావు వంతు రైతులకే అర్హత కల్పించారన్నారు.



2014లోనే కేసీఆర్ సర్కార్ లక్షలోపు రుణాలను మాఫీ చేయడానికి రూ.16,144 కోట్లు వెచ్చించిందని.. సుమారు 35 లక్షల రైతులకు లబ్ది చేకూర్చిందని తెలిపారు. 2018లో అదే లక్షలోపు రుణమాఫీకి రూ.19,198 కోట్లు అంచనా కాగా మొత్తం లబ్దిదారుల సంఖ్య సుమారు 37 లక్షలుగా పేర్కొన్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చినట్లు రూ.2 లక్షల వరకు ఉన్న పంటరుణాలు అన్నీ వెంటనే మాఫీ చేయాలన్నారు. అర్హులైన అందరికీ రైతుబంధు విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.



ఆక్రమణకు గురవుతున్న సెప్టిక్ ట్యాంక్ స్థలానికి జిహెచ్ఎంసి స్థలం అని వ్రాస్తున్న డిప్యూటీ కమిషనర్ రవికుమార్


## కబ్జాకు గురవుతున్న సెప్టిక్ ట్యాంక్ స్థలాన్ని స్వాధీనం చేసుకున్న జిహెచ్ఎంసి అధికారులు

**జిహెచ్ఎంసి స్థలాలు ఆక్రమిస్తే కఠిన చర్యలు: డీసీ రవికుమార్**

**రాజేంద్రనగర్, జూలై18(నమస్తే ఉదయం):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఉప్పర్‌పల్లి వెంకటేశ్వర ఎన్‌క్లేవ్‌లో సుమారు 200 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న సెప్టిక్ ట్యాంక్ స్థలాన్ని జిహెచ్ఎంసి అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సెప్టిక్ ట్యాంక్ స్థలం ఆక్రమణకు రక్షణ కల్పించాలని వెంకటేశ్వరకాలనీ ఆర్‌డబ్ల్యూఏలకు గురువారం ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న వెంటనే డిప్యూటీ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కే రవికుమార్ స్థలాన్ని ఆక్రమణ గురికాకుండా తగిన చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ బృందాన్ని ఆదేశించారు. ఘటనా స్థలానికి డిప్యూటీ కమిషనర్ కే రవికుమార్, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి అక్కడికి చేరుకొని స్వాధీనం చేసుకుని జిహెచ్ఎంసి స్థలం అని బోర్డు రాశారు. జిహెచ్ఎంసి సెప్టిక్ ట్యాంక్ స్థలాన్ని ఆక్రమించడానికి ప్రయత్నించిన వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని డిప్యూటీ కమిషనర్ కే రవికుమార్ ఈ స్థలాన్ని పార్క్ అభివృద్ధి కోసం ఈ ఈ కి లేఖ రాశారు.

## జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను సన్మానించిన రాజేంద్రనగర్ సర్కిల్ ముదిరాజ్ సంఘం నాయకులు

**రాజేంద్రనగర్, జూలై18(నమస్తే ఉదయం):** ముదిరాజ్ సహకార సంఘం రాష్ట్ర చైర్మన్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజుని రాజేంద్రనగర్ సర్కిల్ ముదిరాజ్ నాయకులు రాజేంద్రనగర్



అసెంబ్లీ ఇంచార్జ్ డి సత్యనారాయణ ముదిరాజ్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బి మల్లేష్ ముదిరాజు, కె.నరసింహ ముదిరాజ్, ఈ రమేష్ ముదిరాజ్, కె యాదయ్య ముదిరాజ్, పృథ్వి ముదిరాజ్ ,ఎం రాజు ముదిరాజ్, స్వామి ముదిరాజ్ ,శివ ముదిరాజు, ముదిరాజ్ నాయకులు బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజు ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## బ్లాక్‌బెల్ట్‌లో ప్రతిభ చాటిన విద్యార్థులు


**రాజేంద్రనగర్, జూలై18(నమస్తే ఉదయం):** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ జకాయి కరాటే అసోసియేషన్ నిర్వహించిన బ్లాక్ బెల్ట్ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షలో తొమ్మిది మంది విద్యార్థులకు బ్లాక్ బెల్ట్ సాధించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుదర్శన్ మాస్టర్ రాజేంద్రనగర్ ఇన్చార్జ్ రాజ్ కుమార్ పాల్గొన్నారు.



సుదర్శన్ మాస్టర్ మాట్లాడుతూ మన సెల్ఫ్ డిఫెన్స్ కోసం కరెక్ట్ అని నేర్చుకొని ఉండాలని విద్యార్థులకు మన ఆరోగ్యం చాలా బాగుంటుందని ఎప్పుడూ కూడ సెల్ఫ్ డిఫెన్స్‌పై పక్కనే ఉన్న మన స్నేహితులకు చెప్పింది నేర్పించాలని ముఖ్యంగా మహిళలు కరాటతోపాటు ఇంకేమైనా సెల్ఫ్ డిఫెన్స్‌కి సంబంధించిన నేర్చుకుని ఉండాలని తెలిపారు. దివ్య గాయత్రి దీక్షిత సిద్ధార్థ్ వేదాంత రెడ్డి హర్షిత రెడ్డి దిలీప్ ధనిష్ అభినవ్ సంజయ్ విద్యార్థులు బ్లాక్ బెల్ట్‌లు అందుకున్నారు.

## రైతు రుణమాఫీపై మాట నిలబెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి: ఎమ్మెల్యే జీఎంఆర్

**మూసాపేట, జూలై18(నమస్తే ఉదయం):** ఎన్నికల ముందు రైతులకు చిన్న రుణమాఫీ పై సీఎం రేవంత్ మాట నిలబెట్టుకున్నారని దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జిఎంఆర్ అన్నారు. గురువారం మూసాపేట్ మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులు, రైతు నాయకులు, రైతు కూలీలు, అధికారులతో కలసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌లో దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి పాల్గొని



సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ వీక్షిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

వీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఇదో అద్భుత కార్యక్రమం, జీవితంలో మరిచిపోలేని రోజు, దేశానికి ఆదర్శంగా నిలిచే అవకాశం తనకు ఇచ్చారని సంతోషం వ్యక్తం చేశారు.

ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని, కాంగ్రెస్ మాట ఇస్తే శిలాశాసనం అవుతుందని రుజువు చేశామని అన్నారు. మంత్రుల, అధికారుల సహకారంలో రుణమాఫీ చేశామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు.



రైతు రుణమాఫీ సంబరాల్లో ట్రాక్టర్ నడుపు తున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి





సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కృష్ణమోహన్ రెడ్డి

## దేశానికి వెన్నెముక రైతు

**రైతును రాజు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం: ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి**

**రైతులకు ఇచ్చి మాటను నెరవేర్చిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం**

**ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసి రైతుల నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి**

**సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే**

**గద్వాల జిల్లా ప్రతిని, జూలై18 (నమస్తే ఉదయం):** గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక నందు రైతు రుణమాఫీ నిధులు విడుదల సందర్భంగా ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో రైతులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ రైతులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌ను వీక్షించారు.

ట్రాక్టర్ ర్యాలీలను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్ సంతోష్ జెండా ఊపి ప్రారంభించారు.

సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి రైతులతో కలిసి ఎమ్మెల్యే పాలాభిషేకం చేశారు.

రైతులకు 1లక్ష రుణమాఫీ అయిన సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డిని రైతులు గజమాలతో ఘనంగా సత్కరించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలం గాణ రాష్ట్రం నాలుగు కోట్ల ప్రజల కోసం సోనియా గాంధీ ఆరు గ్యారెంటీలను పథకాలను ప్రవేశపెట్టడం జరిగింది. వరంగల్ సభలో రాహుల్ గాంధీ రైతుల కోసం రైతును రుణ మాఫీని రెండు లక్షల రూపాయలు చేస్తామని ఎన్నికల సమయంలో చెప్పిన ప్రకారం నేడు మొదటి విడతలు రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ చేయడం జరుగుతుంది. దశల వారీగా రెండు లక్షల రూపాయలు రైతులకు రుణమాఫీ చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్క రైతు కుటుంబానికి రెండు లక్షల రుణమాఫీ వర్తిస్తుంది. దీనికి రేషన్ కార్డు తప్పనిసరి కాదు రైతు పట్టా పాస్ బుక్ ఉన్న ప్రతి ఒక్కరితో కుటుంబానికి డిసెంబర్ 2018 నుండి 2023 వరకు రైతులకు బ్యాంకులలో ఉన్న రుణమును ప్రభుత్వమే బ్యాంకర్లతో మాట్లాడి బ్యాంకులో జమ చేయడం జరుగుతుంది. దీనితో రైతుల రుణ మాఫీ కావడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసే విధంగా ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేయడం జరుగుతుంది ఇప్పటికే ఐదు గ్యారెంటీలు పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు.

త్వరలోనే రైతులకు సంబంధించిన రైతుబంధు రైతులకు సంబంధించిన పథకాలను రైతుల పండించిన వరి ధాన్యమును ప్రభుత్వమే కొలుచుకోలు చేసే విధంగా కృషి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం చేసే విధంగా అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతకు కాంగ్రెస్ పార్టీ సోనియమ్మ రాహుల్ గాంధీ ఆశీస్సులతో కృషి చేస్తామని తెలిపారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత రైతులకు సీఎం రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఎన్నికల సమయంలో ఏ విధంగా మాట ఇచ్చారు ఆ మాటను నేటి నుంచి నెరవేర్చు కోవడం జరుగుతుంది. ముందుగా మొదటి విడతలు లక్ష రూపా యలు రుణమాఫీ చేస్తూ నిధులను విడుదల చేసి బ్యాంక్ ఖాతాలో వేయడం జరిగింది. ఆగస్టు నాటికి చెప్పిన మాట ప్రకారం రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేసే విధంగా సీఎం కాంగ్రెస్ పార్టీ కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.

సీఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ చేయడంతో గ్రామాలలో రైతులు ఆనందానికి ఉత్సాహంతో గ్రామ గ్రామాన పండగ వాతా వరణం నెలకొల్పన జరిగింది.

ఏకకాలంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రెండు లక్షల రుణమాఫీ చేస్తున్న శుభ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియ గాంధీకి, రాహుల్ గాంధీ కి, సీఎం రేవంత్ రెడ్డి కి ,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ రైతాంగం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ రఘు కుమార్ శెట్టి,కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, డి.ఆర్ విజయ్, ఉరుకుంద, డి.వై రామన్న, రఘువర్ధన్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్, నవీన్ రెడ్డి, రాఘ వేందర్ రెడ్డి, భీమ్ రెడ్డి, వీరన్న గౌడ్, శ్రీరాములు, రంగస్వామి బాల కృష్ణారెడ్డి, గోవిందు, పురుషోత్తం రెడ్డి, సంతోష్ సంజీవ్, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ రైతుకు రుణ విముక్తి చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..

**ప్రతి రైతు కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం...**

**టీపీసీసీ అధికార ప్రతినిధులు సత్యం శ్రీరంగం**

**కూకట్‌పల్లి, జూలై 18 (నమస్తే ఉదయం):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తున్న సందర్భంగా గాంధీ భవన్‌లో బాణ సంచా కాల్చి, మిఠాయిలు పంచుకొని కాంగ్రెస్ శ్రేణులు భారీగా సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ దీపాదాస్ మున్షి, ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్, ఫిషేర్మెన్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధులు సత్యం శ్రీరంగం, కమల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ భవన్ లో మీడియా సమావేశంలో సత్యం శ్రీరంగం మాట్లాడుతూ వరంగల్ డిక్లరేషన్ ద్వారా రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ





చేస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. ఆగష్టు 15 లోగా మాఫీ ప్రక్రియ పూర్తి చేస్తామని లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి మాట ఇచ్చారు. ఇచ్చిన మాట కట్టుబడి అమలు చేస్తున్నారని అన్నారు. రైతు రుణమాఫీ చేయాలంటే దమ్ము ధైర్యం కావాలని, అలాంటి ధైర్యం చేసిన రేవంత్ రెడ్డికి, అలాగే రైతులకు రుణమాఫీ చేసి రైతులకు వెన్నుదన్నుగా ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు అభినందనలు తెలిపారు. ప్రతీ రైతుకు రుణ విముక్తి చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రతీ రైతు కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, ఇంత పెద్ద ఎత్తున రుణమాఫీ జరిగిందని, లక్షల కుటుంబాలకి న్యాయం జరిగిందని, రైతులు ఇంత పెద్ద ఎత్తున పండుగ చేసుకోవడం అంటే మొదటిసారిగా చూస్తున్నామని అన్నారు. కెసిఆర్ హయాంలో రెండు లక్షల రుణమాఫీ అసాధ్యం అన్నాడు. అలాగే ఒక లక్ష రుణమాఫీకి రూ.19 వేల కోట్లు అవుతాయన్నారు. కానీ, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా ముప్పైవేల కోట్లతో రుణమాఫీ చేస్తుందని, దేశంలోనే తెలంగాణ చరిత్ర సృష్టిస్తుందని, అన్ని రాష్ట్రాలకు తెలంగాణ రాష్ట్రం ఆదర్శం కావాలని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ చేస్తున్నటువంటి రాహుల్ గాంధీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డకి ధన్యవాదాలు తెలియచేసారు.

## బోనాల ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి

**నగర పోలీసు కమిషనర్ కె.శ్రీనివాస్ రెడ్డి**

**సిపి శ్రీనివాస్ రెడ్డిని ఆహ్వానించిన అక్కన్న మాదన్న మహంకాళి ఆలయ కమిటీ**

**హైదరాబాద్,జూలై 18(నమస్తే ఉదయం):** తెలంగాణలో ప్రజలు ఆషాడమాసంలో భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట ప్రకాష్ రెడ్డి గురువారం నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డికి ఆలయ కమిటీ ఆహ్వాన పత్రాన్ని అందజేసి బోనాలు ఉత్సవాలకు ఈ సందర్భంగా కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... అసాంఘిక శక్తుల పట్ల పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారని హెచ్చరించారు. 76వ వార్షిక బోనాల ఉత్సవాల సందర్భంగా ఈ నెల 29న సోమవారం సాయంత్రం 4:00 గంటలకు ఏనుగు అంబరి పై జరగనున్న హరిబౌలి అక్కన్న మాదన్న మహంకాళి ఘటం ఊరేగింపుకి ముఖ్య అతిథిగా పాల్గొని ఊరేగింపును



మహంకాళి అమ్మవారికి బంగారు బోనం సమర్పిస్తున్న ఆలయ కమిటీ

ప్రారంభించాలని కోరుతూ నగర పోలీసు కమిషనర్ కె.శ్రీనివాస్ రెడ్డికి కలసి అక్కన్న మాదన్న మహంకాళి ఆలయ కమిటీ సలహా దారులు జి.రాజారత్నం,కార్యదర్శి కె.దత్తాత్రేయలు అందజేశారు. సప్తమాతృకులకు సప్త బంగారు బోనం కార్యక్రమంలో భాగంగా భాగ్యనగర్ శ్రీ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ ౦చైర్మన్ గాజుల అంజయ్య ఆధ్వర్యంలో గురువారం సికింద్రాబాద్ లోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి బంగారు భవనంతో పాటు పట్టు వస్త్రాలు వడిబియ్యం సమర్పించారు. మీరాలం మండి శ్రీ మహాకాళేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భార్యాభజంత్రీలు సికింద్రాబాద్ కు బయలుదేరి వెళ్లారు. సికింద్రాబాద్లో నార్త్ జోన్ డిసిపి లక్ష్మి పరిమళ, మహాకాళి పీఎస్ ఇన్స్పెక్టర్ పరశురాం తదితరులు బంగారు బోనం ఊరేగింపుకు ఘనంగా స్వాగతం పలికారు.



నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డికి బోనాల ఉత్సవాలకు ఆహ్వానం అందజేస్తున్న ఆలయ కమిటీ

## రైతు రుణమాఫీలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శం:కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి ఇన్చార్జి బండి రమేష్

**కూకట్‌పల్లి, జూలై 18 (నమస్తే ఉదయం):** రైతు సుభిక్షంగా ఉంటే గ్రామం, రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉంటుందని తద్వారా అభివృద్ధి సాధ్యమవుతుందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్రంలో గురువారం రైతు రుణమాఫీ ప్రకటించిన నేపథ్యంలో బాలానగర్ లోని పార్టీ కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కల చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులతో కలిసి రమేష్ పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు రైతు రుణమాఫీని గడువు లోపల అమలు చేస్తున్నందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశానికే ఆదర్శం అన్నారు. ఇలాంటి పథకాన్ని దేశమంతా అమలు చేసి రైతు రాజ్యం కోసం కృషి చేయాలని సూచించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన అన్ని హామీలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేసి తీరుతుందన్నారు. కార్యక్రమంలో నాగిరెడ్డి, తూము వేణు, పుష్పా రెడ్డి, లక్ష్మయ్య, దినేష్, శ్రీకాంత్, శివ, చున్ను పాషా, కుక్కల రమేష్, మధు గౌడ్, అస్లాం, వరహాల స్వామి, రేష్మ , సంధ్య, రేణుక, కల్పనా తదితరులు పాల్గొన్నారు.






విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఇన్స్పెక్టర్ నరేందర్

## డ్రగ్స్ మహమ్మారి పట్ల
# దూరంగా ఉండాలి

**మైలార్‌దేవ్‌పల్లి ఇన్‌స్పెక్టర్ పి.నరేందర్**

**రాజేంద్రనగర్,జులై 18(నమస్తే ఉదయం):** యువత చిన్న వయస్సులోనే డ్రగ్స్‌కు అలవాటు పడి వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని,ఈ మహమ్మారి జోలికి వెళ్లవద్దని మైలార్‌దేవ్‌పల్లి ఇన్‌స్పెక్టర్ పి.నరేందర్ తెలిపారు.గురువారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మహవీర్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్ నివారణకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 450 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ




సందర్భంగా ఇన్‌స్పెక్టర్ పి.నరేందర్ మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వం డ్రగ్స్ నివారణకు సీరియస్‌గా ఉందన్నారు.డ్రగ్స్ నివారణకు మొదటగా కదం తొక్కాల్సింది విద్యార్థులేనన్నారు.విద్యార్థి దశ నుంచే డ్రగ్స్‌కు దూరంగా ఉండి మంచి ప్రయోజకులు కావాలన్నారు. అంతేకాకుండా డ్రగ్స్‌కు సంబంధించి ఏదైనా సమాచారం ఉంటే తమకు తెలియజేయాలని, చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, ఎస్సైలు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ నిధులు విడుదల

**- ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామన్న సీఎం రేవంత్**

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 18(నమస్తే ఉదయం):** రుణమాఫీ నిధుల విడుదల సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గురువారం సాయంత్రం రైతులతో వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేటిదొడ్డి మండలం మైలగడ్డ రైతువేధికలో మండల వ్యవసాయ అధికారిణి మహాలక్ష్మి ఆధ్వర్యంలో వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం ఏర్పాటు చేయగా ఏఈఓలు, రైతులు వీక్షించారు. ఈ సందర్భంగా మండల నాయకులు గోపాల్ మాట్లాడుతూ... రైతుల ఖాతాల్లోకి రుణమాఫీ నిధులను తెలంగాణ ప్రభుత్వం జమ చేసిందన్నారు. ఇవాళ 11 లక్షల 50 వేల మంది రైతుల ఖాతాల్లోకి నిధులు విడుదలై మొత్తం రైతుల ఖాతాల్లోకి




రైతు రుణమాఫీ విడుదల చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి కార్యక్రమాన్ని వీక్షిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు


రూ. 6 వేల 98 కోట్ల నిధులు జమ అయ్యాయన్నారుమ. రైతు రుణమాఫీపై సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకొని నేడు రైతాంగానికి రుణ విముక్తి చేయడం ఇది భవిష్యత్తు తరాలకు ఎప్పటికీ గుర్తుండేలా నిలిచిపోయిందన్నారు.

రూ.2 లక్షల రుణమాఫీ తెలంగాణ ప్రభుత్వం ఏకకాలంలో పూర్తి చేయడం హర్షనీయమన్నారు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన మాట కట్టుబడి రైతులకు సంక్షేమ ఫలాలు అందించాలని ఆ తర్వాత ఆ ఘనత రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు.

రైతు రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది కాబట్టే.. కష్టమైనా రుణమాఫీ చేస్తున్నారని పేర్కొన్నారు. పెద్ద ఎత్తున రుణమాఫీ జరుగుతున్న నేపథ్యంలో ప్రతీ కార్యకర్త రుణమాఫీ గురించి ప్రచారం చేసి సంబురాలు జరుపుకోనే సమయం వచ్చిందన్నారు.మాట ఇచ్చి కట్టుబడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి నియోజకవర్గ ప్రజలు రైతులు రుణపడి ఉంటారన్నారు.

## బీజేపీ రాష్ట్ర ఓబిసి మోర్చా ప్రోగ్రాం
# కో-ఆర్డినేటర్‌గా ఆడికే రాజు

**రాజేంద్రనగర్,జులై 18(నమస్తే ఉదయం):** బీజేపీ రాష్ట్ర ఓబిసి మోర్చా ప్రోగ్రాం కో-ఆర్డినేటర్‌గా మైలార్ దేవులపల్లి డివిజన్ లక్ష్మీగూడ బస్తీకి చెందిన సీనియర్ నాయకుడు ఆడికే రాజు నియమితులయ్యారు.ఈ మేరకు రాష్ట్ర బిజెపి కార్యాలయంలో గురువారం ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు.మైలార్ దేవులపల్లి బిజెపి డివిజన్ అధ్యక్షునిగా రెండుసార్లు,రాజేంద్రనగర్ సర్కిల్ యువ మోర్చా అధ్యక్షునిగా,గ్రేటర్ హైదరాబాద్ యువ మోర్చా కార్యదర్శిగా,రంగారెడ్డి జిల్లా మద్దూర్ మోర్చా అధ్యక్షునిగా,రాష్ట్ర బీసీ మోర్చా కార్యవర్గ సభ్యులుగా ఆడికే రాజు పనిచేశారు.2009 సంవత్సరంలో మైలార్ దేవులపల్లి డివిజన్ బీజేపీ కార్పొరేట్ అభ్యర్థిగా పోటీ చేశారు.ఈ సందర్భంగా ఆడికే రాజు మాట్లాడుతూ...పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ప్రజల పక్షాన పోరాడుతానని ఆయన తెలిపారు.ప్రజా సేవకు తన జీవితం అంకితం అని తెలిపారు. రాష్ట్రంలో నియంత పాలన సాగుతోందని అన్నారు. జిల్లాలో పార్టీ పటిష్టతకు కృషిచేస్తానని తెలిపారు.



నియామక పత్రం అందుకుంటున్న అడికె రాజు

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అధిక సీట్లు గెలిచేందుకు కృషి చేస్తానన్నారు.ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్యం చేస్తానని ఆడికి రాజు వెల్లడించారు.తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పచెపిన కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డి,బండి సంజయ్,ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్,ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్,రంగారెడ్డి జిల్లా పార్టీ పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లకు నెలకు రూ.18వేలు వేతనంగా చెల్లించాలి

**రాజేంద్రనగర్, జూలై(నమస్తే ఉదయం):** ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ క్యాంప్ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సీఐటీయు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జాజాల రుద్రకుమార్, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ రామ్మోహన్ రావు, సిఐటియు తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సునీత, గండిపేట మండల యూనియన్ నాయకురాలు లత లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15 రోజులు సమ్మె హామీలు , కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలను, ఫిబ్రవరి 9న ఆరోగ్య శాఖ కమిషనర్ ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలన్నారు. పెరుగుతున్న ధరల కనుగుణంగా ఆశా వర్కర్లకు ఇచ్చే పారితోషికాన్ని నెలకు రూ. 18 వేలకు పెంచి ఇవ్వాలన్నారు. ప్రభుత్వం ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కారం కోసం ఐఏఎస్ ఆఫీసర్ ఆధ్వర్యంలో కమిటీ వేస్తామని చెప్పారని గుర్తు చేశారు. వేసిన కమిటీ ఆషా ల సమస్యలు పరిశీలించి ప్రభుత్వానికి తగిన ప్రతిపాదనలు పంపే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఆ కమిటీ ఆశల డిమాండ్స్ ను పరిగణంలోకి తీసుకొని యూనియన్ ప్రతినిధులతో ముఖాముఖి చర్చలు కూడా జరుపుతామని చెప్పారన్నారు. సమ్మె కాలం వేతనం చెల్లిస్తామని ఇతర పెండింగ్ బిల్లులు కూడా చెల్లిస్తామని హామీ ఇచ్చారన్నారు. డైరెక్టర్ హామీ ప్రకారం అక్టోబర్ 9న ఆశ వర్కర్ల నిర్వాదిక సమ్మెను విరమించారని తెలిపారు. కొత్తగా ఏర్పాటైన ప్రభుత్వం ఆరేడు



రాజేంద్రనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద సామ ఇంద్రపాల్ రెడ్డికి వినతిపత్రం అందచేస్తున్న ఆశా వర్కర్లు

నెలలు కావస్తున్నా, ఇప్పటివరకు ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించడం లేదని వాపోయారు. వెంటనే. ఆశాల డిమాండ్ లు పరిష్కరించాలన్నారు. ఇదే విషయమై ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే అందుబాటులో లేని కారణంగా ఆఫీసులో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులు సామ ఇంద్రపాల్ రెడ్డి వినతి పత్రం తీసుకొని ఎమ్మెల్యే కు అందజేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు ఎన్ జంగయ్య, ఆశ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ కార్మికులు సుజాత, శంకరమ్మ, అరుణ, తోపాటు కార్మికులు పాల్గొనడం జరిగింది.

## 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీకి
# రాష్ట్ర ప్రభుత్వం స్వీకారం...

**ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం...**

**తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్‌యుఐ ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్...**

**కూకట్‌పల్లి, జూలై 18 (నమస్తే ఉదయం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ గురువారం రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ శ్రీకారం చుట్టిందని తెలంగాణ రాష్ట్ర యు.ఐ ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేస్తున్న సందర్భంగా ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ కి, సీఎం రేవంత్ రెడ్డికి, డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మల్లు బట్టి విక్రమార్క చిత్రపటానికి తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు.

ఈ సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ

ఆగస్టు 15 వరకు రెండు లక్షల రైతు రుణమాఫీ చేస్తే హరీష్ రావు రాజీనామా చేస్తా అన్న విషయం మర్చిపోవద్దని, కేటీఆర్, కేసీఆర్ కూడా రాజీనామా చేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తున్నారని, నేడు రైతు రుణమాఫీ కూడా విజయవంతంగా చేస్తున్నారని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు రుణమాఫీ చేస్తా అని మొండి చేయి చూపించారని, గత ప్రభుత్వ నాయకులు దోపిడీ మాత్రమే చేశారే తప్ప ఏనాడూ కూడా రైతుల గురించి పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. హరీష్ రావు అన్న మాటను నిలబెట్టుకోవాలి, కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజా ప్రభుత్వం మీ లాగ ప్రజలను మోసం చేసే ప్రభుత్వం కాదని అన్నారు. ఇక బీఆర్ఎస్ నాయకులు చెప్పుకునేది ఏం లేదు, ఇప్పటి వరకు రుణమాఫీ చేస్తే రాజీనామాలు చేస్తా అన్నారు. నేటితో రైతుల కలనేరవేరింది, మీరు రాజీనామా చేయడమే మిగిలింది అని



అన్నారు. రైతులకు రుణమాఫీ చేసిన ప్రజాప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా
# ప్రతి ఒక్కరూ పోరాటం చేయాలి...

**మాదకద్రవ్యాల రహిత సమాజం ఏర్పాట్లు కృషి చేయాలి...**

**బాలానగర్ డిసిపి సురేష్ కుమార్...**

**కూకట్‌పల్లి, జూలై 18 (నమస్తే ఉదయం):** మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ పోరాడాలని, మాదక ద్రవ్యాల రహిత సమాజం ఏర్పాటుకు కృషి చేయాలని బాలానగర్ డిసిపి సురేష్ కుమార్ పిలుపునిచ్చారు. బాలానగర్ లోని నైపర్ లో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి బాలానగర్ డిసిపి సురేష్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యార్థులకు యాంటీ డ్రగ్స్, యాంటీ ర్యాగింగ్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా బాలానగర్ డిసిపి సురేష్ కుమార్ మాట్లాడుతూ డ్రగ్స్ వాడకం వల్ల సమాజంలో వచ్చే దుష్పరిణామాలు, ఆరోగ్య సమస్యల గురించి విద్యార్థులకు వివరించారు. చాలామంది యువత సరదాగా మొదలుపెట్టిన ఈ అలవాటు వ్యసనంగా మారి వారి భవిష్యత్తును నాశనం చేస్తుందని, కాబట్టి విద్యార్థులు అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉండాలని విద్యార్థుల హితవు పలికారు. యువత దేశానికి పట్టుకొమ్మలని వారు మంచి ఆలోచనలు కలిగి ఉండాలని సమాజాభివృద్ధికి



తద్వారా దేశ అభివృద్ధికి తోడ్పడాలని విద్యార్థులకు సూచించారు. ఒక వ్యక్తి డ్రగ్స్ కి అలవాటు అయితే మాన్పించడం చాలా కష్టమని అన్నారు. విద్యార్థులు, సామాన్య ప్రజలు పోలీసు వారికి తమ వంతు సహాయ, సహకారాలు అందించాలని సూచించారు. విద్యార్థులు ర్యాగింగ్ కు పాల్పడితే చట్టపరంగా ఎలాంటి శిక్షలు ఉంటాయో వివరించారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ ఏసిపి హనుమంతరావు, బాలానగర్ సీఐ నవీన్ కుమార్ మరియు వివిధ కాలేజీల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి , రైతు రుణమాఫీ వీడియో కాన్ఫరెన్స్ ను తిలకిస్తున్న జిల్లా కలెక్టర్ సంతోష్, ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

# రుణమాఫీ రైతు సంక్షేమానికి ఎంతో దోహదం: ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

**వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, గద్వాల ఎమ్మెల్యే**

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 18(నమస్తే ఉదయం):** రుణమాఫీరైతు రుణమాఫీ రైతు సంక్షేమానికి ఎంతో దోహదం చేస్తుందని గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గురువారం 2024 నిధుల విడుదల కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో భేటీ అయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్

బి.యం. సంతోష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్, ఎల్ డి ఎం అయ్యపు రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ముఖ్య మంత్రి చిత్ర పటానికి శాసన సభ్యులు పాలాభిషేకం చేశారు. పండగ వాతావరణంలో ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు.



## సీఎం సహాయనిధి
# పేదల వైద్యానికి వరం

**- ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి**

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 18(నమస్తే ఉదయం):**
సీఎం సహాయ నిధి పేదల వైద్యానికి వరం లాంటిదని గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గురువారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో మల్దకల్, కె.టి దొడ్డి మండలంలోని వివిధ గ్రామానికి చెందిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయనిధి ద్వారా



మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. వివిధ ఆరోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మరియమ్మ కు(చికిత్స) నిమిత్తం 24వేలు, దుర్గమ్మకు (చికిత్స) నిమిత్తం 9వేలు, విశ్వనాథ్‌కు (చికిత్స) నిమిత్తం 9వేల రూపాయల చెక్కును అందజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, జంబు రామన్ గౌడు, సింగిల్ విండో డైరెక్టర్ రఘు కుమార్ శెట్టి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆంజనేయులు, నరేందర్ రెడ్డి, ప్రవీణ్, కిరణ్,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ఇంజనీరింగ్ కళాశాలలో
# యాంటీ డ్రగ్ కమిటీల ఏర్పాటు

**రాజేంద్రనగర్, జూలై18(నమస్తే ఉదయం):**
ఇంజనీరింగ్ కళాశాలలో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు మైలార్ దేవుపల్లి ఇన్స్పెక్టర్ నరేందర్ తెలిపారు. మైలార్ దేవ్‌పల్లె చెరువు సమీపంలో గల మహావీర్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం విద్యార్థులకు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని అవగాహన కల్పించారు. డ్రగ్స్ సేవిస్తే బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందని, కేసుల్లో ఇరుక్కుని ఉన్నత చదువులు చదవలేక పోతారని విద్యార్థులకు సూచించారు. మాదక ద్రవ్యాలకు



దూరంగా ఉండాలని, బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఎవరైనా డ్రగ్స్ తీసుకొని వస్తే వారి వివరాలు కళాశాల అధ్యాపకులకు గాని, స్థానిక పోలీస్ స్టేషన్ లో గాని సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మహావీర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఉషశ్రీ, ఎస్ఐ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసగించిన సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

**వనపర్తి జిల్లా ప్రైవేటు ఉద్యోగ సంఘం జిల్లా నాయకులు గాడిల నవీన్**

**కొత్త కోట,జూలై18(నమస్తే ఉదయం):**
రెండు లక్షల రుణమాఫీ అని చెప్పి లక్ష రుణమాఫీ చేసి మరోసారి రైతులను మోసగించిన సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని చెప్పాలని వనపర్తి జిల్లా ప్రైవేటు ఉద్యోగ సంఘం జిల్లా నాయకులు గాడిల నవీన్ డిమాండ్ చేశారు.లక్ష మాఫీ చేసి రెండు లక్షలు మాఫీ చేసినాము అని పేపర్ ప్రకటనలా ? ఇంకా ఎంతకాలం రైతులను మోసం చేస్తారు అని డిమాండ్ చేసారు. పేపర్ ప్రకటనల మీద ఉన్నఅంత సోయి రైతుల మీద లేదు ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమైంది ఏకకాలం లో రెండు లక్షల రుణమాఫీ అన్నావు, లక్ష రుణమాఫీ ఎట్లా చేస్తావు?



**రైతు భరోసా ఎగొట్టి రుణమాఫీకి నిధులా?**

రైతు భరోసా ఇవ్వకుండా రైతులను మోసం చేయడమేనా ప్రజా పాలనా? ఆనాడు వ్యతిరేకించిన మీరు ఇవ్వాళ కెసిఆర్ నిర్మించిన రైతు వేదికలలోనే సంబరాల? రాష్ట్రంలో 60 లక్షల మంది రైతులు ఉంటే 11 లక్షల మంది రైతులకేనా రుణమాఫీ? ఇంకా 49 లక్షల మంది రైతుల పరిస్థితి ఏమిటి అని అన్నారు..




గద్వాల పట్టణ కేంద్రంలో రాజీవ్ గాంధీ చౌక్ వద్ద సంబరాలు జరుపుకుంటున్న మాజీ జడ్పీ చైర్మన్ సరిత, మున్సిపల్ చైర్మన్ కేశవ్



సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న మాజీ జడ్ పి చైర్మన్ సరిత మున్సిపల్, చైర్మన్ కేశవ్

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి

**మాజీ జెడ్పీ చైర్మన్ సరిత**

**పురవీధులలో ఎద్దుల బండ్లపై ర్యాలీ చేస్తూ అంబరాన్నింటిన రైతున్నల సంబరాలు**

**సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం**

**మాజీ జడ్పీ చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరిత తిరుపతయ్య, మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్**

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 18(నమస్తే ఉదయం):**
రైతు రుణమాఫీపై సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకొని నేడు రైతాంగానికి రుణ విముక్తి చేయడం ఇది భవిష్యత్తు తరాలకు ఎప్పటికీ గుర్తుండేలా నిలిచిపోతుందని మాజీ జడ్పీ చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరిత తిరుపతయ్య, మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్ అన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలో రైతులకు రూ. 2లక్ష రుణమాఫీ చేస్తూ మొదటి విడతగా రూ.1లక్ష లోపు రుణమాఫీ చేస్తూ మాట నిలబెట్టుకున్న సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ గురువారం జిల్లా కేంద్రంలో పురవీధుల గుండా ఎడ్ల బండ్ల పై ర్యాలీ తీశారు. అనంతరం రాజీవ్ సర్కిల్ లో మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్ అధర్వంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభీషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ...రైతే రాజు రైతన్నలందరూ బాగుంటేనే మనందరం బాగుంటామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో హామీలో భాగంగా ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని సోనియాగాంధీ ఆశీస్సులతో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఆగష్టు 15 నాటికీ రైతులకు రుణమాఫీ చేస్తామన్నారు. గత ప్రభుత్వం రైతులకు ఫాలో వడ్డీలంటూ ఎన్నో ఆశలు చూపిందని మరెన్నో హామీలు ఇచ్చి అవి నెరవేర్చలేదని విమర్శించారు. నేటి నుంచి జరగబోయే రైతు రుణమాఫీ గురించి 20 సంవత్సరాల వరకు రెట్కతులు చెప్పుకునేలా కార్యక్రమాలు రూపొందించాలని సూచించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి లబ్దిదారులందరికీ రుణమాఫీ చేస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రేషన్‌కార్డులు లేని 6 లక్షల మంది అన్నదాతల రుణాలను మాఫీ చేస్తామన్నారు. పెద్ద ఎత్తున రుణమాఫీ జరుగుతున్న నేపథ్యంలో ప్రతీ కార్యకర్త రుణమాఫీ గురించి ప్రచారం చేసి సంబురాలు జరుపుకోవాలన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల పరిపాలనలో రైతులకు ఇచ్చిన హామీ లను నెరవేర్చలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన విధంగానే మొదటి విడతగా 1 లక్ష లోపు రుణమాఫీ కి శ్రీకారం చుట్టారని హర్షం వ్యక్తం చేశారు. గద్వాల్ నియోజకవర్గంలో 5 మండలాల్లో దాదాపు 10,099 పైచిలుకు రైతన్నలకు రుణ మాఫీ లభించనిందని పేర్కొన్నారు. మూడు దఫాలుగా రుణమాఫీ చేయబోతున్నామని తెలిపారు.

సీఎం రేవంత్ రెడ్డి గద్వాల నియోజకవర్గ ప్రజల తరపున రైతాంగం తరపున కాంగ్రెస్ ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# రైతు రుణమాఫీ అమలుకు పకడ్బందీ చర్యలు

**- గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్**

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 18(నమస్తే ఉదయం):**
గురువారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ శాఖ, సహకార శాఖ, లీడ్ బ్యాంక్ మేనేజర్ లతో కలిసి రైతు రుణమాఫీ (పథకం) కార్యక్రమంపై తీసుకోవలసిన చర్యలుపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే రైతు రుణమాఫీ కార్యక్రమం జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని ఆయన తెలిపారు. జిల్లాలో 27 వేల 398 మంది రైతులు, 23 వేల 548 రైతు కుటుంబాలకు రూ. 144 కోట్ల రుణమాఫీ వర్తిస్తుందని, ప్రభుత్వ నిబంధనల మేరకు ఈ పథకం స్వల్పకాలిక పంట రుణాలకు తేదీ 12 డిసెంబర్,2018 లేదా ఆ తరువాత మంజూరైన లేక రెన్యువల్ అయిన రుణాలకు 09-డిసెంబర్, 2023 తేదీ నాటికి బకాయి ఉన్న పంట రుణాలకు ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. రేషన్ కార్డు లేని వారికి కూడా ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు.



మొదటి విడతగా ఒక లక్ష వరకు, రెండవ విడతలో మరో లక్ష వరకు దశల వారీగా రుణమాఫీ కార్యక్రమం అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ పథకంలో ప్రయోజనం పొందే లబ్ధిదారుల జాబితాను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని బ్యాంకులు, సహకార శాఖ ద్వారా రైతులకు నేరుగా వారి వారి ఖాతాలలో రుణమాఫీ సొమ్ము జమవుతుందని అన్నారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో వ్యవసాయ శాఖ బ్యాంకులతో కలిపి కమిటీలను ఏర్పాటు చేస్తామని అన్నారు. ఇట్టి కమిటీల ద్వారా వివిధ కారణాల వల్ల తలెత్తే సమస్యలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరిష్కరించడం జరుగుతుందన్నారు. రైతు రుణమాఫీ కోసం వచ్చే రైతులకు పూర్తిగా సహకరిస్తూ వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా బ్యాంకర్లు, వ్యవసాయ, సహకార శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి సహకరించాలన్నారు. గురువారం అన్ని మండల కేంద్రాలలో రైతు వేదికల వద్ద రుణ మాఫీ పై గౌరవ ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లాలోని 24,398 లబ్ధిదారుల ఖాతాలకు నేరుగా లక్ష రూపాయల వరకు రుణమాఫీ డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు.

ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్, డిసిఓ ప్రసాద్ రావు, ఎల్డిఎం అయ్యప్ప రెడ్డి, బ్యాంకర్లు, వ్యవసాయ శాఖ మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.






పెబ్బేర్‌లో జెడ్‌పిహెచ్‌లో చదివిన పదవ తరగతి 1980-1981 బ్యాచ్ విద్యార్థులు, పదో తరగతిలో ప్రతిభ చాటిన విద్యార్థినికి హార్దిక సహాయం అందజేస్తున్న 1980-1981 బ్యాచ్ విద్యార్థులు

# విద్యాభివృద్ధితోనే అభివృద్ధికి బాటలు

**ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 1980-81 బ్యాచ్ విద్యార్థుల తోడ్పాటు**

**పెబ్బేర్, జూలై18(నమస్తే ఉదయం):**
పెబ్బేరు పట్టణ కేంద్రంలో జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో ఎస్ ఎస్ సి చదివిన 1980-81 బ్యాచ్ విద్యార్థులు 23-24 బ్యాచ్ యువ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు హార్దిక సహాయం అందజేశారు. 2023-24 బ్యాచ్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పదవతరగతిలో విద్యార్థులకు క్యాష్ ప్రైజ్, పుస్తకాలను ప్రజెంటేషన్ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రావు, బాలికల ఉన్నత పాఠశాల జిహెచ్ఎం విజయలక్ష్మితో పాటు దాదాపు 20 మంది ఎస్ ఎస్ సి 1981 బ్యాచ్ విద్యార్థులు పాల్గొన్నారు. సుమారు పదిమంది విద్యార్థులకు 22 వేల బహుమతులను దజేశారు. విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని విద్యార్థులకు విద్యార్థులకు మంచి మోటివేషన్ కెసిఆర్.

ఈ ప్రభుత్వ పాఠశాలలో చదివిన మేము కూడ మంచి ప్రయోజకులం అయ్యామని,చెప్తూ మీరు కూడ కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉండాలని వక్తలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు గౌను బుచ్చారెడ్డి, మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి, బి.సాయిరెడ్డి,పి.శ్రీనివాసులు,బి. శ్రీనివాస్ శెట్టి, జి.శ్రీనివాసులు, కె.సత్యనారాయణ రెడ్డి, కె.నాగరాజ్,ఎం నాగేశ్వరయ్య, బి యాదగిరి శెట్టి, పి. సాయి రెడ్డి, కె.బ్రహ్మానందరెడ్డి, జి.అరుంధతి లు పాల్గొన్నారు. ఈ బ్యాచ్ వాళ్లు 2017 లో దాదాపు మూడున్నర లక్షలు వస్తువులను పాఠశాలకు ఇవ్వడం జరిగింది. అలాగే గత మూడు సంవత్సరాల నుండి అక్కడ SSC చదివి అత్యుత్తం ప్రతిమ కనబరిచిన విద్యార్థులకు క్యాష్ ప్రైజ్ లు, మేముంటోళ్లు బుక్స్ ఇవ్వడం జరిగింది.

# పెబ్బేరు గ్రామస్తులకు హ్యాట్సాఫ్

**- ప్రముఖ సామాజికవేత సుదర్శన్**

**గద్వాల్ ,జూలై18(నమస్తే ఉదయం):**
50 ఏండ్ల నాటి జమ్మిచెట్టుకు ప్రాణం పోయడంపై పెబ్బేరు గ్రామస్తులకు సామాజికవేత హ్యాట్సాఫ్ చక్క సుదర్శన్ రెడ్డి చెప్పారు.వనపర్తి జిల్లా పెబ్బేరులో రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా తొలగించిన 50 ఏండ్ల నాటి జమ్మిచెట్టును స్థానికంగా ఉన్న వేణుగోపాల స్వామి ఆలయ ఆవరణలో తిరిగి నాటారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పర్యావరణాన్ని రక్షించడంలో పెబ్బేరు గ్రామస్తుల అంకిత భావం కనబడుతుందని ఆయన తెలిపారు. ఆ గ్రామ ప్రజలను మనం కూడా అనుసరించి, హరిత వారసత్వాన్ని కాపాడుకుందామని ఆయన పిలుపునిచ్చారు.



పునర్నిర్మాణం చేసిన జమ్మి చెట్టుకు పూజలు చేస్తున్న పురోహితులు, ప్రజలు

**Printed and Published MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy,Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.Damodhar Reddy. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733